

నేడు జర్నలిజం కోర్సుకు నోటిఫికేషన్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జర్నలిజంలో డిప్లమో కోర్సు నోటిఫికేషన్‌ను శుక్రవారం రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్‌లో సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల విడుదల చేస్తారు. ఈ మేరకు ప్రెస్ అకాడెమీ సెక్రెటరీ మామిడిపల్లి బాల గంగాధర తిలక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ జర్నలిస్టుల వత్తి నైపుణ్యం పెంపొందించేందుకు ప్రారంభించ తలపెట్టిన ఈ కోర్సు నోటిఫికేషన్ విడుదలలో మంత్రితో పాటు ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, సి.రాఘవాచారి పాల్గొంటారు. రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు మండేల శ్రీరామ్మూర్తి, అధ్యక్షుడు కుడుపూడి పార్ధసారథి తదితరులు పాల్గొంటారని తెలిపారు. పాత్రికేయులందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

గుడ్ల కొనుగోళ్లలో ట్రేడర్

- చక్రం తిప్పుతున్న దళారులు
- గిట్టుబాటు కాని పౌల్ట్రీ రైతులు
- సామాన్యులకు తగ్గని భారం



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఒక వైపు ప్రభుత్వ సహకారం లేకపోవడం, మరో వైపు దళారులు చక్రం తిప్పడంతో కోడి గుడ్ల రైతులు నష్టాల బాట పడుతున్నారు. కోళ్ల ఫారాలు అద్దెకు తీసుకోవడంతో మొదలై కోడి పిల్లల కొనుగోలు, మేత, విద్యుత్ తదితర ఖర్చులకు రూ.లక్షల మేర పెట్టుబడి పెట్టినా ఆదాయం లభించడం లేదనే ఆవేదన అత్యధిక మందిలో వ్యక్తమవుతోంది. దళారీ వ్యవస్థకు అడ్డులేకపోవటతో ఆరుగాలం కష్టం చేసిన రైతులకు కనీస గిట్టుబాటు ధర లభించడం లేదంటున్నారు. కానీ గుడ్లు కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్‌కు ఎగుమతులు చేసే దళారులు మాత్రం ఆఫీసుల్లో కూర్చొని లాభాలు గడిస్తున్నారు. గుడ్లు లోడింగ్ అయిన తరువాత నాలుగు రోజులకు వాళ్ల ఇష్టం వచ్చిన ధర నిర్ణయిస్తే దానికి రైతులు కట్టుబడి ఉండాల్సిందే. కనీసం మిగులు సంగతి ఎలా ఉన్నా గిట్టుబాటు ధర కూడా రాని సందర్భాలను రైతులు ఎదుర్కొంటున్నారు. గుడ్లు కొనుగోలు చేయడంలో ప్రధానంగా ట్రేడర్స్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పౌల్ట్రీలలో ఉత్పత్తి అయిన గుడ్లను ట్రేడర్స్ కొనుగోలు చేయాలి. కొనుగోలు చేసిన గుడ్లకు మాత్రం కనీసం ధర మాత్రం చెప్పరు. రైతుల వద్ద గుడ్డు కొన్నప్పుడు కనీసం ధర విషయం మాట్లాడిన దాఖలాలు ఉండవు. నాలుగు రోజులు తర్వాత ట్రేడర్ వద్ద ఇంత అని చెబితే దానిని మహాప్రసాదంలా స్వీకరించాలే తప్ప ప్రశ్నించే పరిస్థితులు లేవు. పౌల్ట్రీ పరిశ్రమ ద్వారా ఉమ్మడి జిల్లాలో 40 వేల మందికి ఉపాధి లభిస్తోంది. సుమారు 300లకు పైగా పౌల్ట్రీలు ఉన్నట్లు అంచనా. కోటి 60 లక్షల కోళ్లు ఉన్నాయి. వాటి నుంచి కోటి 10 లక్షల గుడ్లు రోజుకు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రస్తుతం గుడ్డు ధర 4.15 పైసలు ఉండగా కమీషన్లు పోను రైతుకు 4.06 పైసలు మాత్రమే అందుతుంది. కనీసం రైతులకు రూ.5.00 ధర లభిస్తే గిట్టుబాటు అవుతుందని రైతులు చెబుతున్నారు. అదే విధంగా గుడ్ల అమ్మకాలకు ప్రత్యేంగా ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని కొన్నేళ్లుగా రైతులు కోరుతున్నారు. కొన్ని పంటలకు పత్తి, పొగాకు, పసుపులకు బోర్డులు ఏర్పాటు మాదిరిగానే, పౌల్ట్రీ పరిశ్రమకు ధరల నియంత్రణ కోసం ఏర్పాటు చేయాలి. దీనివల్ల రైతులకు వినియోగదారులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వమే రైతుల నుంచి కొనుగోలు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కోడిగుడ్లు తక్కువ ధరకు ప్రజలకు అందజేసే అవకాశాలను పరిశీలించాలని కోరుతున్నారు. ఫలితంగా దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేసి రైతులకు, ప్రజలకు ఊరట కల్పించే అవకాశాలు ఉన్నాయి.

చక్రం తిప్పుతున్న దళారులు

గుడ్లు ఎగుమతుల్లో కొన్నేళ్లుగా దళారులు చక్రం తిప్పుతున్నారు. స్థానికంగా ఉన్న ట్రేడర్స్. ఇతర రాష్ట్రాల్లో ఉన్న ట్రేడర్స్‌లు లాబీయింగ్ చేయడం ద్వారా ట్రేడర్స్‌కు లాభాలు, రైతులకు నష్టాలు అనే విధంగా మారిపోయిందని రైతులు చెబుతున్నారు. ఏమైనా మాట్లాడితే మళ్లీ ట్రేడర్ గుడ్లు కొనుగోలు విషయంలో ఇబ్బందులు పెడతారనే ఆందోళన రైతుల్లో ఉండటమే కారణం. దళారీ వ్యవస్థ వల్ల ఇటు పౌల్ట్రీ రైతులు కాని, అటు వినియోగదారులకు ఏమాత్రం ఉపయోగం లేదు. గుడ్డు ధరలతో సంబంధం లేకుండా మార్కెట్‌లో వినియోగదారుడు ఒక్కొక్కటీ రూ.6 నుంచి రూ.ఏడు వరకూ విక్రయిస్తున్నారు. ఈ దుస్థితిని అధిగమించేందుకు ప్రభుత్వం బోర్డు ఏర్పాటు చేయాని రైతులు కోరుతున్నారు.

పదో తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు

ప్రజాశక్తి-గోపాలపురం

విద్యార్థులు ఉన్నత ఆశయాలను దృష్టిలో ఉంచుకొని చదవాలని, జీవితంలో రాణించాలంటే సమయపాలన క్రమశిక్షణ, పట్టుదల అలవర్చుకోవాలని భీమోలు సర్పంచ్ అన్నెపు వెంకటలక్ష్మి విద్యార్థులకు సూచించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు గురువారం వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలు దష్టిలో పెట్టుకుని చదవాలని, జీవితంలో రాణించాలంటే సమయపాలన క్రమశిక్షణ, పట్టుదల అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు ఐదేళ్లుగా పాఠశాలలో మంచి కలయికతో స్నేహపూర్వకంగా ప్రేమానురాగాలతో విద్యను అభ్యసించి ప్రయోజకులు కావడానికి, ఉన్నత చదువులు అభ్యసించేందుకు బయటకు వెళ్లే క్రమంలో 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సభ ఘనంగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో తరగతి విద్యార్థులు, పదో తరగతి విద్యార్థులు పాటలు డాన్సులు సాంస్కృతిక కార్యక్రమాలు అందకరినీ ఆకర్షించాయి. సర్పంచ్ సౌజన్యంతో పరీక్షలకు వెళుతున్న 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు, పరీక్ష అట్టలు, స్కేలు పరీక్ష సామాగ్రి కిట్లను విద్యార్థులకు ఆమె అందజేశారు. పరీక్షలు ఉత్తమ ఫలితాలు పొంది ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ గొర్రెపాటి దుర్గ, ప్రధానోపాధ్యాయులు చాపల రామారావు, కృష్ణ ప్రసాద్, సిఆర్‌పి నాగరాజు, నాయకులు రాంపండు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో విద్యార్థులు

దళిత వాడల్లో దుర్గంధం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో ఉన్న పంచాయతీల్లో డ్రెయినేజీలు పొంగి ప్రవహిస్తున్నాయి. సంవత్సర కాలంగా మునికూడలి దళితవాడలో డ్రెయినేజీ పొంగి ప్రవహిస్తోంది. స్థానికులు ఎన్నోసార్లు పంచాయతీ అధికారుల దష్టికి సమస్యను తీసుకెళ్లామని తెలిపారు. సంవత్సర కాలంగా డ్రెయినేజీ పొంగి వ్యాధులు బారిన పడుతున్నామని, దుర్గంధంతో దోమలు వద్ధి చెంది కుడుతున్నాయని వాపోతున్నారు. సమీపంలో ఉన్న సహాయ ఆరోగ్య కేంద్రం మొదలుకొని దళిత కాలనీ మొత్తం వరకూ డ్రెయినేజీ పొంగి అటు పాదచారులకు, ఆరోగ్య సహయ కేంద్రానికి వెళ్లే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజారోగ్యం దష్ట్యా మండల వైద్యాధికారులకు, పంచాయతీ అధికారులకు, మండల కార్యాలయంలో విన్నవించినా సమస్యను పట్టించుకోకుండా వదిలేస్తున్నారన్నారు. దుర్గంధం కారణంగా దోమలు పెరిగి సమీపంలో ఉన్న ప్రజలు రోగాలు పాలై భయభ్రాంతులకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.


మునికూడలిలో దుర్గంధం

విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించాలి

ప్రజాశక్తి-తాళ్లపూడి

పదో తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థీ పోటీతత్వంతో పరీక్షలు రాసి ఉత్తమ ర్యాంకులు సాధించాలని మండల మానవత శాఖ అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి మండల మానవత శాఖ పెద్దేవంలో జిఎస్ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 32 మంది విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేసింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షునితోపాటు రీజనల్ చైర్మన్ వి.చంద్రయ్య, కార్యదర్శి ఎస్.సుబ్బారావు, సభ్యులు ఎన్.సత్యనారాయణ, హెచ్ఎం క్షేమ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


అల్పాహారం అందిస్తున్న మానవత సభ్యులు

పింఛనుపై ఎల్ఐసి ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి పెన్షనర్ల సమస్యలపై తీవ్ర నిర్లక్ష్య ధోరణితో ఉందని పలువురు యూనియన్ నాయకులు విమర్శించారు. భోజన విరామ సమయంలో వారు నిరసన తెలిపారు. 5వ పే కమిషన్ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు 30 శాతం కుటుంబ పింఛను, పెన్షన్ అప్డేషన్‌ను ఎప్పటి నుంచో అమలు చేస్తున్నారన్నారు. కుటుంబ పింఛను 30 శాతం పెంచాలని, ఇతర పెన్షన్ సదుపాయాల మెరుగుదల సిఫార్సు చేస్తూ ఎల్ఐసి బోర్డు మూడున్నరేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయకుండా మూడేళ్లుగా తాత్సారం చేస్తోందన్నారు. ఎల్ఐసికు సంబంధించి కొన్నేళ్లుగా ఈ విషయం కోర్టుల్లో ఉందని తెలిపారు. అప్డేషన్ అమలు కుదరదన్నట్టుగా ప్రభుత్వ వైఖరి ఉందని, నూతన పింఛను పథకం పథకం రద్దు చేయాలని, ఈలోగా ఎన్‌పిఎస్ పథకంలో ఉన్న ఉద్యోగులకు యాజమాన్య వాటాను 10 శాతం నుంచి 14 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని పూర్తిగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు సతీష్ ప్రయాగ, పెన్షనర్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కెఎస్.మూర్తి, రఘునాథరావు, రాజమండ్రి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.రాంబాబు, ఎం.కోదండరాం, బెనర్జీ, శిరీష, చిరంజీవి, మాథ్యూస్, కల్యాణి, అప్పల లక్ష్మి, పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఎల్ఐసి ఉద్యోగులు


వాడవాడలా శ్రీరామ నవమి వేడుకలు

జిల్లావ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల అన్నదానాలు చేపట్టారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉండ్రాజవరం మండలంలో వివిధ గ్రామాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడిపర్రులోని ఆలయంలో నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు, సతీమణి సుమలత దంపతులు పూజలు చేశారు. ముత్యాలమ్మపేటలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో జెడ్‌పిటిసి నందిగం భాస్కర రామయ్య, ఆదిమూలం కాశీమోహనరావు, బండారు శ్రీను, ఆదిమూలం రాంబాబు, మంచిం శెట్టి వెంకటరమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు. **కడియం** మండలం వేమగిరిలోని ప్రాచీన శ్రీరామాలయంలో శ్రీరామనవమి ఉత్సవం పౌండర్ ట్రస్టీ కొత్తూరి సుబ్బరాజు వంశస్తులు కొత్తూరి నాగేశ్వరరావు సుజాత దంపతులు సీతా రాముల కళ్యాణం నిర్వహించారు. కొత్తూరి. సూర్యనారాయణ, కొత్తూరి నాగేశ్వరరావు, కొత్తూరి శ్రీనివాసు, కొత్తూరి రంగారావు, కొత్తూరి నాగరాజు, కొత్తూరి దుర్గాప్రసాద్, కొత్తూరి రంగారావు (నాని), కొత్తూరి భాగ్యరాజ్, కొత్తూరి సాయి పాల్గొన్నారు. మాధవరాయుడు పాలెంలో సీతారాముల, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కల్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అన్నందేవుల చంటి, విజయ దంపతుల ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారు. ఈ ఉత్సవంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ పాల్గొన్నారు. **తాళ్లపూడి** సద్గురు సాయినాథ్ నిలయం వద్ద హెల్పి ంగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేగేశ్వరపురం, తాళ్లపూడి, పెద్దేవం, తాడిపూడి, గజ్జరం గ్రామాల్లో పలు ఆలయాల వద్ద నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద నవమి వేడుకలు నిర్వహించారు. **రాజమహేంద్రవరంలో** పలు ఆలయాల్లో జరిగిన వేడుకల్లో గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ పాల్గొన్నారు. లలితానగర్ 5వ వీధి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో అభయాంజనేయస్వామి ఆలయం, వీరభద్రపురం శ్రీ కోదండ రామాలయంలో, లాలాచెరువులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద కట్టా సత్యనారాయణ ఆధ్వర్యంలో పూజలు చేశారు.


కడియంలో..


ఉండ్రాజవరంలో..

కష్టాల్లో ఉన్నవారికి స్థైర్యం కల్పించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం


ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయమే కాకు మానసిక స్థైర్యాన్ని కూడా అందించాలని ఎస్ఐ కె.రామారావు అన్నారు. మండల కేంద్రంలోని ఉండ్రాజవరంకు చెందిన దివ్య దుర్గ ప్రమాదానికి గురై నడవలేని స్థితిలో ఇంటికే పరిమితమై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. పోలీస్ స్టేషన్‌కు సమీపంలోనే నివాసముంటున్న దుర్గ రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి, తీవ్ర గాయాల పాలయ్యింది. ఆమె పరిస్థితి తెలుసుకున్న ఎస్ఐ రామారావు గురువారం రెండు బస్తాల బియ్యం అందచేశారు. ఆయన చొరవతో దాతలు స్పందించి, ఆమెకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. అమ్మ బ్లడ్ సంస్థ నిర్వాహకులు రూ.20 వేలు ఎస్ఐ రామారావు ద్వారా దుర్గకు అందచేశారు. ఈ సందర్భంగా అమ్మ బ్లడ్ బ్యాంక్ సభ్యులు రాము, నాగరాజు, మధు, పివి రాములను ఎస్.ఐ అభినందించారు.



సాయం అందిస్తున్న ఎస్ఐ రామారావు

ఎన్ఎంఎంఎస్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గోపాలపురం

నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్షిప్ పరీక్షలో మండలంలోని విద్యార్థులు సత్తా చాటారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఏట జాతీయ స్థాయిలో ఎన్ఎంఎంఎస్ పరీక్ష నిర్వహిస్తారు. దీనిలో ఎంపికైన వారికి నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.12,000 చొప్పున ఉపకార వేతనం ఇస్తారని తెలిపారు. మండలంలోని విద్యార్థులు ఈ అర్హత సాధించి తోటి పిల్లలకు ఆదర్శంగా నిలిచారని ఉపాధ్యాయులు వారిని అభినందించారు. గోపాలపురం మండలం హుకుంపేట గ్రామానికి చెందిన అజిత్ దుర్గాప్రసాద్ రాజంపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్నాడు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు తెలిపాడు. నా ఉన్నత చదువులకు ఈ వేతనం ఎంతో ఉపయోగపడుతుంది. వాదాలకుంట గ్రామానికి చెందిన కొడమంచిలి వెంకటేష్ స్థానిక పాఠశాలలో చదువుతున్నాడు. తండ్రి ఆటో డ్రైవర్ కాగా తల్లి వ్యవసాయ కూలీ. వీరిని పలువురు అభినందించారు.


నిఖిల్


వెంకటేష్

కార్టూ'నిజం'



అంటే అదానీ, అంబానీలపై ఆధారపడేలా చేస్తారు కదా సార్..!!

తగ్గని ఫ్యాన్ ఫాలోయింగ్..

ప్రజాశక్తి-కడియం

టెక్నాలజీ పెరిగింది. ఎన్నో ఆధునిక యంత్రాలు, పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. తరతరాలుగా వస్తున్న అనేక వస్తువులు మాయమైపోతున్నాయి. కాని ఎంత టెక్నాలజీ పెరిగినప్పటికీ వేసవిలో విసనకర్రల (చేతిపంకాలు)కు డిమాండ్ తగ్గడం లేదు. ఎసిలు, కూలర్లు, ఫ్యాన్లు వంటివన్నీ వేసవిలో ఎంతో దోహదపడతాయి. అయితే వీటన్నిటికీ విద్యుత్తు మూలం. కాని ఇవేమీ లేకుండా అందరికీ వేసవిలో ఉక్కపోత నుంచి ఉపశమనం ఇస్తాయి విసనకర్రలు. అందుకనే వాటికి ఆదరణ కొనసాగుతూ వస్తుంది. నాలుగైదు దశాబ్దాల క్రితం వరకూ ఇవే అందరికీ చల్లటి గాలినిచ్చే ఉపకారణాలు. ఇవి లేని ఇల్లుండేది కాదు. కాలం మారుతోంది. ఆధునిక పరికరాల ద్వారా కత్రిమ గాలిని పొందుతున్నారు. కానీ వీటినే నమ్ముకున్న పెద్ద వయస్సు వాళ్లు నేటికీ వాడుతూనే ఉంటారు. మిగిలిన కాలాల్లో ఒబ్బిడిగా ఒక చోట భద్రపరచినప్పటికీ వేసవిలో వీటిని బయటకు తీస్తారు. మరికొందరు కొత్త వాటిని కొనుగోలు చేస్తారు. ఇప్పుడు కొనుగోలు, అమ్మకాల సీజన్ ప్రారంభమైంది. విజయనగరం ప్రాంతం నుంచి లారీలపై రాజమహేంద్రవరం సమీపంలోని కడియం మండలం వేమగిరి జంక్షన్‌కు తీసుకొస్తున్నారు. అక్కడ నుంచి ఉభయ గోదావరి జిల్లాలో అమ్మకాలు సాగిస్తున్నారు. ముఖ్యంగా ఈ వేసవి కాలంలో జరిగే సీతారాముల కళ్యాణాలలో విసనకర్రల పాత్ర కీలకంగా ఉంటుంది. చేతిలో విసనకర్ర లేకుండా ఈ కళ్యాణ మహోత్సవం తిలకించడం కష్టమవుతుంది. అందుకునే ఉత్సవాలకు వచ్చే భక్తులకు కమిటీ వాళ్లు ఉచితంగా పంపిణీ చేస్తుంటారు.


విసన కర్రలు విక్రయిస్తున్న వ్యాపారి

ప్రధాన రోడ్డులో పొంచిన ప్రమాదం..

ప్రజాశక్తి-కడియం

ధవళేశ్వరం నుంచి సామర్లకోట వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారిలో కడియం ప్రభుత్వ మత్స్య క్షేత్రం సమీపాన, ప్రధాన పంటకాలువ నుంచి కడియం ఆవ ప్రాంత పొలాలకు నీరందించే కాలువ వంతెనకు రక్షణగోడలు కూలిపోయి ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఈ ప్రధాన రహదారి గుండా రాజమహేంద్రవరం నుంచి కాకినాడ, రామచంద్రపురం, యానాం తదితర పట్టణాలకు నిత్యం ఆర్‌టిసి బస్సులు ప్రయాణాలు కొనసాగిస్తాయి. వందలాది లారీలు, వేలాది ఇతర వాహనాలు రాకపోకలు కొనసాగిస్తాయి. గతంలో ఉన్న రక్షణగోడలు కూలిపోవడంతో వాటి స్థానంలో ఇనుపరాడ్లతో రెయిలింగ్ ఏర్పాటు చేశారు. అవికూడా తుప్పు పట్టి విరిగిపోయాయి. దీంతో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని వాహనదారులు , ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో రాకపోకలు కొనసాగించడం మరింత ఇబ్బందికరంగా మారిందని ఆవ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా ఉందని పలువురు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి రక్షణ గోడలు నిర్మించాలని, కనీసం తాత్కాలికంగానైనా రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


ప్రమాదకంరగా ఉన్న రక్షణ గోడ

1న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి చాగల్లు

చాగల్లు 33/11 కెవి ఎస్ఎస్ ఫీడర్‌కు వార్షిక మరమ్మతుల నేపథ్యంలో 1వ తేదీన చాగల్లు, నేలటూరు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్ శాఖ ఇంజనీర్ బి.వీరభద్రరావు తెలిపారు, మల్లవరం సబ్ స్టేషన్ 33 కెవి ఫీడర్ మరమ్మతుల వల్ల ఆ పరిధిలో ఉన్న అన్ని 11 కెవి ఫీడర్స్ సంబంధించి విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. దీని వల్ల మల్లవరం సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, కావున వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి చాగల్లు

లయన్స్ క్లబ్, మదర్ థెరిసా సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ప్రారంభించారు. చాగల్లు గ్రామ శివారు ఇందిరమ్మ కాలనీ, జగనన్న కాలనీలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వి.సత్యనారాయణ, మదర్ థెరిసా సేవా సమితి అధ్యక్షుడు పోలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కూళ్ల పంచాయతీ పరిధిలో గల తమ్మయ్యపాలెంలో సుమారు 40 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి మృత దేహాన్ని పోలీసులు లభ్యమైంది. పరిసర ప్రాంతాల్లో వ్యక్తి అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంటే సమాచారం ఇవ్వాలని పోలీసులు గురువారం తెలిపారు దీనిపై కె.చిరంజీవి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహితపై అత్యాచార యత్నం

ప్రజాశక్తి-మండపేట

వివాహితను బెదిరించిన వ్యక్తిపై పట్టణ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఏడిద కొత్తూరుకు చెందిన బొక్కా దుర్గా భవాని పట్టణంలోని పాటిమీద వున్న తన తల్లి ఇంటికి బుధవారం వచ్చింది. ఆరోజు మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె బంధువైన ముత్యాల స్వామి ఇంట్లోకి ప్రవేశించి ఆమెను అత్యాచారయత్నం చేశాడు. దుర్గాభవాని తల్లి రావడంతో కడుపుమీద తన్ని ఇంటి కిటికీ అద్దాలు పగులగొట్టి నీ అంతు చూస్తానని ముత్యాలస్వామి బెదిరించాడని భవాని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

కట్నం వేధింపుల కేసు నమోదు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

కట్నం వేధింపులపై సామర్లకోట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మండలంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన మానుపూడి ప్రశాంతి తన భర్త నూక రాజు అదనపు కట్నం తెమ్మని మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్నాడని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఆమె భర్త జి.మేడపాడుకు చెందిన మానుపూడి నూక రాజుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పశువధను అడ్డుకున్న పోలీసులు ఇద్దరి అరెస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

పశువధను అడ్డుకుని పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వివరాలు ఇవి.. రామచంద్రపురం పట్టణంలో కాంప్లెక్స్ వెనుక వున్న బోల ఆదెయ్య పాక నందు ద్వారపూడి సంత నుండి కొని తెచ్చిన ఆవులను వధించి వాటి మాంసం ని రాజబాబు నగర్ లో గల మాంసం దుకాణాలకు అమ్ముతున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో రామచంద్రపురం ఎస్ఐ డి. సురేష్ బాబు సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో నుండి ఆరు ఆవులను ఒక ఎద్దును స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గంధం ఏసు బాబు, బోల ఆదెయ్యలను అదుపులోకి తీసుకొని వారి పై యానిమల్ యాక్ట్ కేసు నమోదు చేశారు. ఆవులను, ఒక ఎద్దును బొబ్బిలంక గోశాలకు తరలించారు. దీనిపై కేసును ఎస్ఐ డి సురేష్ బాబు దర్యాప్తు చేస్తున్నారు.



విద్యాసంస్థల యాజమాన్యాన్ని విచారిస్తున్న అధికారులు

బాలిక మృతిపై విచారణ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

సామర్లకోట మండలం ఉండూరు కటినీ విద్యాసంస్థల్లో రెండవ తరగతి చదువుతున్న జార్ఖండ్ రాష్ట్రం హంట్ జిల్లా కుంతీ గ్రామానికి చెందిన సోనా కుమారి అనే పదకొండు సంవత్సరాల వయసుగల బాలిక అస్వస్థతకు గురై సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే బాలిక కటీనీ విద్యాసంస్థల్లో గత ఏడాది చేరి అక్కడే హాస్టల్లో ఉంటున్నది. రెండు రోజులుగా జ్వరం తగ్గకపోవడంతో సమీపంలో ఉన్న మెడికవర్ ఆసుపత్రికి తరలించి చికిత్స ప్రారంభించినప్పటికీ ఫలితం లేక మృతిచెందింది. అనంతరం ఆసుపత్రి నిబంధనల మేరకు బాలిక మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి, ఐసిడిఎస్, పోలీస్ అధికారులకు సమాచారం అందడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఉండూరు చేరుకుని కటీనీ విద్యాసంస్థల యాజమాన్యంతో విచారణ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికో లీగల్ కేసులో భాగంగా అనుమానాస్పదస్థితిలో మృతి చెందినట్లు అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. మృతి చెందడానికి దారితీసిన పరిస్థితులపై కటీనీ విద్యా సంస్థల యాజమాన్యం తోను, బాలిక తల్లిదండ్రులతోను అధికారులు విచారణ నిర్వహించారు. ఈ విచారణలో జిల్లా విద్యాశాఖ అధికారిని అన్నపూర్ణ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే ప్రవీణ, తిమ్మాపురం ఎస్ఐ నాగార్జున రాజు, ఎంఇఓ సత్య నారాయణ రాజు, ఎంఇఐ వైవి శివరామకృష్ణ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - కాజులూరు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తణుకు వాడ గ్రామంలో గురువారం తాటాకు ఇల్లు దగ్ధమైనట్లు గ్రామస్తులు, రెవెన్యూ అధికారులు తెలిపారు. దెయ్యాల సత్తిబాబు దెయ్యాల దుర్గ లక్ష్మి కుటుంబాలు నివసిస్తున్న తాటాకు ఇంటికి గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించాయి. దీంతో గ్రామస్తులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో ప్రమాద స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో రూ.రెండు లక్షల వరకు ఉంటుందని రెవెన్యూ అధికారులు తెలిపారు. సంఘటన స్థలాన్ని మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రెవెన్యూ అధికారి వేగేశ్వరరావు, సర్పంచ్ నరాల సుబ్బరాజు, స్థానిక నాయకులు పరిశీలించారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ పరిధిలోని మహిళ అదృశ్యంపై గురువారం యానాం పోలీసులు కేసు నమోదు చేశారు. యానాం జక్రియ నగర్‌లో నివాసం ఉంటున్న రాచకొండ ఆదిలక్ష్మి (45) అనే మహిళ ఈ నెల 25 తేదీన ఇంటి నుండి వెళ్లిపోయిందని ఆమె కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో రాచకొండ సూర్యవతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు.

టెన్త్ విద్యార్థులకు యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ అండ

- మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ
- ప్రజ్ఞ వికాస పరీక్షలు నిర్వహణ
- ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉపాధ్యాయ ఐక్య ఉద్యమాల్లో చురుకైన పాత్ర వహిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల హక్కుల సాధనకు కృషి చేస్తున్న యుటిఎఫ్ 'చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు' అనే నినాదంతో విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తోన్న ఎస్ఎఫ్ఐలు సంయుక్తంగా విద్యార్థుల మెరుగైన చదువుల కోసం కూడా కృషి చేస్తున్నాయి. ముఖ్యంగా పదో తరగతి పిల్లలకు అండగా నిలుస్తున్నాయి. వచ్చే నెల 3 నుంచి 18వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యాశాఖ నూరు శాతం ఉత్తీర్ణత సాధనకు, మెరుగైన ఫలితాలే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేస్తోంది.

ప్రజ్ఞ వికాస పరీక్షకు విశేష స్పందన

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ల ఆధ్వర్యంలో ఈనెల 10, 11, 12 తేదీల్లో కాకినాడ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పిల్లలకు నిర్వహించిన ప్రజ్ఞా వికాస పరీక్షకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లాలో కాకినాడ, కాకినాడ రూరల్, పిఠాపురం, తుని, సామర్లకోట, పెద్దాపురం, తాళ్లరేవు, కరప తదితర 19 మండలాల పరిధిలో 200 హై స్కూళ్లలో నిర్వహించిన ఈ పరీక్షకు దాదాపు 8 వేల మంది హాజరయ్యారు. విద్యార్థుల్లో దాగివున్న మేధస్సును వెలికి తీయడం కోసం, పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం చేయాలనే ఉద్దేశంతో ఈ పరీక్షలు నిర్వహించారు.వారిని చదువుల్లో మరింతగా ప్రోత్సాహించేందుకు కాకినాడ నగరం పరిధిలో పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు, సర్టిఫికెట్లను ప్రధానం చేసారు. పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలి, పరీక్షలు రాసే పద్ధతులపై అవగాహన కల్పించారు.



ప్రజ్ఞ వికాస పరీక్షల్లో విజేతలైన విద్యార్థులతో యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

సంక్షేమ విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు

యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో జిల్లాలో ఇటీవల పిల్లలకు సామర్లకోట, పెద్దాపురం, ప్రత్తిపాడు, జగ్గంపేట, పెద్దమల్లాపురం, పాండవులపాలెంలలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గిరిజన సంక్షేమ హాస్టళ్లలో సుమారు 100 మందికి స్టడీ మెటీరియల్‌ను, మోడల్ టెస్ట్ పేపర్లను అందించారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశంతో ఉచితంగా అందించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ సంఘాలు ముందుటాయని ఇటువంటి కార్యక్ర మాల ద్వారా నిరూపిస్తున్నారు. కేవలం పోరాటాల్లోనే కాకుండా పేద విద్యార్థులకు సహకార అందించడంలోనూ ముందుంటున్నాయి.



మంచి మార్కులు సాధించాలానే ఉద్దేశంతోనే

విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రణాళికబద్ధంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలానే ఉద్దేశ్యంతోనే వారికి తోర్పాటును అందిస్తున్నాం. చదువుల్లో మరింత ప్రోత్సాహం అందించడమే మా లక్ష్యం. విద్యార్థులు బాధ్యతగా, బాగా చదివి తల్లి దండ్రులకు పేరు తీసుకుని రావాలి.

టి.చక్రవర్తి, యూటీఫ్ జిల్లా కార్యదర్శి, కాకినాడ



చదువు కోసం పోరాటం చేయాలి

విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసమే జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో నిర్వహించిన ప్రజ్ఞ వికాస పరీక్షలకు అనేకమంది ఉత్సాహంగా పాల్గొ న్నారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపా డుకోవడం అందరి బాధ్యత. అందుకే విద్యార్థులు చదువు కోసం పోరాటాలు సాగించాలి.

ఎం.గంగా సూరిబాబు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



పరీక్షలు చాలా ఉపయోగ పడ్డాయి

ఎస్ఎఫ్ఐ, యూటీఫ్ ఆధ్వర్యంలో నిర్వ హిం చిన ప్రజ్ఞ వికాస పరీక్షలు మాకు చాలా ఉపయోగపడ్డాయి. పరీక్షలు ధైర్యంగా రాసే విధంగా సిద్ధంగా ఉన్నాం. మంచి మార్కులు సాధించేందుకు కష్ట పడుతున్నాం.

గంజి రాజు, పదో తరగతి విద్యార్థి, మెక్లారిన్ హైస్కూల్, కాకినాడ

గుండెపోటుతో రైతు కూలీ సంఘం నేత మృతి



పల్లేటి బసవయ్య (ఫైల్)

ప్రజాశక్తి- రామచంద్ర పురం

అఖిల భారత రైతు- కూలీ సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నాయకులు పల్లేటి బసవయ్య (70) గురు వారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతికి సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, అఖిల భారత రైతు- కూలీ సంఘం, పిడిఎస్ యూ నాయకులుసంతాపాన్ని తెలియ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సిద్ధూ మాట్లాడుతూ బసవయ్యకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని కాకినాడ జిల్లా, కరప మండలం, గొర్రిపూడి ఆయన స్వగ్రామం అని వివరించారు. దళిత కుటుంబానికి చెందిన ఆయన సుదీర్ఘకాలం దళిత ఉద్యమాల్లోనూ, విప్లవ ఉద్యమాలలోనూ పనిచేశారు. 2014 నుండి న్యూ డెమోక్రసీ పార్టీలోను, అఖిల భారత రైతు-కూలీ సంఘం లోను పనిచేస్తున్నారు. తాళ్ళరేవు, కరప మండలాల్లో భూమిలేని నిరుపేదలకు సాల్ట్ భూములు పంపిణీ చేయాలని పోరాటాన్ని సాగించారని. గోకవరం మండలం గంగంపాలెం గ్రామంలోని సీలింగ్ భూముల కోసం సాగిన పోరాటంలోను, ఏజెన్సీలో ఆదివాసి భూ పోరాటాలలోను ఆయన క్రియాశీలకంగా పాల్గొన్నారు. జిల్లాలో కార్మిక హక్కుల కోసం సాగిన పోరాటాలలో ఆయన క్రియసీలకంగా పాల్గొన్నారు. గ్యాస్ డెలివరీ కార్మికుల అక్రమ తొలగింపు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలలో ఆయన పాల్గొన్నారు. వివిధ ప్రజా సంఘాలు సాగించిన ప్రజా ఉద్యమాలలో ఆయన పాత్ర గణనీయమైనది. ఆయన, పీడిత, తాడిత వర్గాల విముక్తి కోసం విప్లవోద్యమంలో తన వంతు కృషి సాగించారు. సంతాపం తెలిపిన వారిలోఎం దుర్గాప్రసాద్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి,పీ డీ ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు బి. సిద్ధూజి సూరిబాబు ఉన్నారు.

బసవయ్య మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి - కాకినాడ

అఖిల భారత రైతు, కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నాయకులు పల్లేటి బసవయ్య మృతికి సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ బసవయ్య సుదీర్ఘకాలం దళిత ఉద్యమాలలో పనిచేశారని, పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని రాజశేఖర్ నివాళులు అర్పించారు.

యానాం వార్తలు

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - యానాం

గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎంఎల్ఏసి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మాట్లాడుతూ 2011 నుండి విద్యా శాఖలో పనిచేస్తున్న సుమారు 20 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు విడుదల చేయాలని కోరారు. దానికి హోం మంత్రి సమాధానం ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా జాయిన్ అయిన వారిని తొలగించమని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా ఎందుకు ఇప్పటి వరకు తొలగించలేదని ప్రశ్నించారు. దానికి ఎంఎల్ఏ అశోక్ ప్రస్తుత విద్యాశాఖ అధికారిని దీనికి సంబంధించి వివరణ కోరగా మాజీ మంత్రి ఒత్తిడితోనే వారిని విధుల్లో కొనసాగించాల్సి వచ్చిందని తెలిపారన్నారు. వారు చేసిన తప్పులకు ఉద్యోగులను బలి చేయొద్దని, గత కొన్ని ఏళ్లుగా విద్యే జీవనోపాధిగా చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలని, తక్షణమే జీతాలు చెల్లించాలని కోరారు. హోం మంత్రి నమ్మశివాయ అందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



గవర్నర్‌ను సత్కరిస్తున్న,స్పీకర్ సెల్వం, ఎంఎల్ఎ అశోక్

బడ్జెట్ ఆమోదంపై హర్షం

పుదుచ్చేరి 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొత్తం బడ్జెట్ ను ఆమోదించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ స్పీకర్ ఎంబాలం ఆర్ సెల్వంతో కలిసి స్థానిక యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పుదు చ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళ సై సౌందరరాజన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువాతో సత్కరించి కతజ్ఞతలు తెలియజేశారు.

కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

యానాం నియోజకవర్గంలో శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకుని ప్రధాన ఆలయాలకు భక్తులు పోటెత్తారు.స్థానిక చింతా వారి వీధి,కొత్తపేట, ధరియాలతిప్ప,గణపతి నగర్,కామిశెట్టి వారి వీధి, పిల్లరాయ వీధి,కనకాల పేటలో గల రామా లయాలలో కన్నుల పండువగా కళ్యాణం జరి పారు. ఆయా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలను తిలకించేం దుకు ప్రజలు తండోప తండాలుగా తరలి వచ్చారు. అనంతరం నిర్వహించిన అన్న దానంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు పలు ఆలయాలను దర్శించుకున్నారు.



భక్తులతో చింతా వారి వీధి రామాలయం

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరాన్ని స్థానిక ఎస్ఆర్కే ఆర్ట్స్ కళాశాల నందు గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్ఎఓ ముని స్వామి పాల్గొని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ రీజనల్ కోఆర్డినేటర్ చింతపల్లి కష్ణ సుధాకర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ ను ఒకటి, రెండుగా విభజించి ఏడు రోజులపాటు యానాం నియోజకవర్గంలో తమ వాలంటీర్లతో కలిసి వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రెండు యూనిట్లకు సంబంధించి ఇద్దరు ప్రోగ్రామ్ ఆఫీసర్లు చెల్లి నరేష్, సిదిరెడ్డి శ్రీనివాస్‌లు ఉంటారన్నారు. అనంతరం మహిళలపై గృహహింస అన్న అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



సిఎం, గవర్నర్‌లను కలిసిన కేంద్ర ప్రతినిధి బృందం

ఆర్ఆర్‌యు ప్రాంతీయ క్యాంపస్ ఏర్పాటు

కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయం (ఆర్ఆర్‌యు) ఆధ్వర్యంలో పుదుచ్చేరిలో ప్రాంతీయ క్యాంపస్‌ను ఏర్పాటు చేసి వివిధ భద్రతా దళాలకు జూన్ 1 నుంచి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆర్ఆర్‌యు ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు పుదుచ్చేరి క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ నందకుమార్ పర్యవేక్షణలో జాతీయ సెక్యూరిటీ, పోలీస్ సిబ్బంది, సెంట్రల్ పోలీస్ సంస్థల దళాలకు అంతర్జాతీయ స్థాయిలో వృత్తి నైపుణ్యాలు మెరుగు పరచడానికి శిక్షణా తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు. పుదుచ్చేరిలోని ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్లో మౌలిక సదుపాయాలతో ఆర్ఆర్‌యు క్యాంపస్ సిద్ధంగా ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా క్యాంపస్‌లు ఏర్పాటు చేసి యువతకు దేశ భద్రత, పోలీసులు సుదీర్ఘ కాలం పాటు సేవ చేసేం దుకు సిద్ధం చేయాలని ప్రధాని పిలుపునిచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఆర్‌యు ప్రతినిధులు గవర్నర్ తమిళసై, సీఎం రంగస్వామి,హెూం మంత్రి నమశ్శివాయం లను కలిసి వివరించారు.



మునిస్వామికి వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

అసిస్టెంట్ పోస్ట్ ప్రమోషన్ ద్వారానే ఇవ్వాలి

యానాంలో మినిస్ట్రీరియల్ క్యాడర్ అసిస్టెంట్ పోస్టుకు సంబంధించి యుడిసి లకు ప్రమోషన్ పద్ధతిలోనే నియామకం జరగాలని యానాం మినిస్ట్రియల్ స్టాఫ్ అసోసియేషన్ సభ్యులు ఆర్ ఏ ఓ మునిస్వామిని గురువారం కలిసి వినతి పత్రాన్ని అందించారు.లిమిటెడ్ డిపార్ట్మెంటల్ కాంపిటేటివ్ ఎగ్జామి నేషన్ పద్ధతిని ఆపాలని వారు పేర్కొన్నారు. సీనియారిటీ కి సంబంధించిన సమస్యలు తలెత్తుతాయని అందుచేత ఉన్నతాధికారులకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బేతాళం కుమార్, ఉపాధ్యక్షుడు రెయ్యా శ్రీనివాసు,సత్య మురళీధర్, షాభాష్, అద్దంకి మల్లికార్జునరావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న ఆర్ఏఓ మునుస్వామి

నాటక రంగాన్ని ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన నాటక రంగాన్ని ప్రజలు ఆదరించడంతోపాటు ప్రభుత్వం కూడా ప్రోత్సహించాలని నాటక కళాకారుడు ఏ. దక్షిణామూర్తి పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం నిర్వహించారు. కళాకారుడు కె. పుల్లారావు మాట్లాడుతూ నేడు నాటక రంగం ఆధునికతను సంతరించుకుంటూ సామాజిక, రాజకీయ సమస్యలను సార్వజనీనకంగా రచిస్తూ సమగ్రంగా చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో నాటక రంగ కళాకారులు ఏ. దక్షిణామూర్తి, సిహెచ్. కృష్ణవేణి, కె.పుల్లారావు, పి. సిహెచ్. సత్యనారాయణ, వై. వాసు తదితరులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్.శ్రీ నగేష్, రేలంగి బాపిరాజు, చింతపల్లి సుబ్బారావు, వై.కష్ణ, అడబాల సత్యనారాయణ, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



కళాకారులకు సన్మానం

ఘనంగా వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి కాకినాడరూరల్

రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ సమాజంలోని వివిధ అనారోగ్యాలు, వ్యాధులను నివారించడానికి గాను చికిత్స చేయడంలో 365 రోజులు వైద్యుల కృషి అభినందనీయమన్నారు. అనంతరం డాక్టర్ గౌరీ శేఖర్, డాక్టర్ గుబ్బల లక్ష్మణ ప్రసాద్ లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్, గ్రంథాలయ విశ్రాంతి ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు, ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీ నగేష్, రాజా, రేలంగి బాపిరాజు ,రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



వైద్యులకు సన్మానం

వృద్ధులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి కాకినాడరూరల్

రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ లో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో అడబాల దత్త ధీరజ్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు దుస్తులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ మానవీయ బంధాలను పటిష్టం చేసే పుట్టినరోజును ఒక వేడుకగా పేద కుటుంబానికి చెందిన వృద్ధుల సమక్షంలో జరుపుకోవడం హర్షనీయమ న్నారు. ప్రతి ఏటా వచ్చే పుట్టినరోజును ప్రధాన పండుగగా భావించి ఏదైనా సేవా కార్యక్రమం చేయడం వలన దానికి సార్థకత చేకూరుతుందని అన్నారు. పుట్టినరోజును ఆడంబరంగా కాకుండా నిరాడంబరంగా చేసుకు నే మార్పు యువతలో రావడం అభినందనీయమని ఈ సందర్భంగా దత్త ధీరజును పట్నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి భ మిడి శివశంకర్ సత్యనారాయణ మూర్తి ,అడబాల రత్న ప్రసాద్, పరస సత్యనారాయణ, బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, రేలంగి బాపరాజు, రాఘవరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు దుస్తులు పంపిణీ చేసిన దృశ్యం

నవరత్నాల పాలనలో నవ మోసాలు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ఎన్నికలకు ముందు నవరత్నాలు అని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నవ మోసాలు ప్రభుత్వంగా మారిందని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి మండిపడ్డారు. 'ఇంటింటికి మీ అనంతలక్ష్మి' 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాల్లో భాగంగా రూరల్ మండల పరిధిలోని ఎపిఎస్పి బాపన్న దొర కాలనీలో గురువారం తెదేపా రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తితో కల్సి ఆమె ఇంటింటికి వెళ్లి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కింతాడ శేఖర్ కాళ్ళ శ్రీను ముమ్మిడి కష్ణ చాట్రాతి సాయిబాబా గుబ్బల సత్తిబాబు పడమటి వీరబాబు బొజ్జ భవానిసాంబశివరావు పలివెల గాయత్రి పిల్లి విజయ్ గోపాల్ కోడి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలోపాల్గొన్న మాజీఎంఎల్ఎ తదితరులు